క్లుప్తంగా

ప్రిన్సిపాల్‌కు సన్మానం

కుంటాల: మండలంలోని కల్లూర్ కస్తూర్బా పాఠశాలలో పని చేసిన ప్రిన్సిపాల్ సవితారాణి నిజామాబాద్ జిల్లా కోటగిరి కస్తూరిబా పాఠశాలకు ప్రిన్సిపాల్‌గా బదిలీపై వెళ్లారు. ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్‌లో పని చేసిన ప్రిన్సిపాల్ సువర్ణ బదిలీపై ఇక్కడికి వచ్చారు. వీరిని ఉపాధ్యాయులు సన్మానించి అభినందించారు.

రాయితీ బస్‌పాస్‌లు సద్వినియోగం చేసుకోవాలి

భైంసాటౌన్: గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆర్టీసీ అందిస్తున్న రాయితీ బస్‌పాస్‌లను సద్వినియోగం చేసుకోవాలని డీఎం అమృత ఒక ప్రకటనలో బుధవారం పేర్కొన్నారు. 18ఏళ్లలోపు బాలికలు 20కి.మీల వరకు, 12 ఏళ్లలోపు బాలురు ఉచితంగా బస్‌పాస్ పొందవచ్చన్నారు. టీఎస్ ఆర్టీసీ పాస్ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

భైంసాటౌన్: పట్టణంలోని ఆర్అండ్‌బీ విశ్రాంతిభవనం వద్ద సీపీఐఎంఎల్ ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. ఈనెల 26న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే సభను జయప్రదం చేయాలని కోరారు. పీడీఎస్‌యూ నాయకులు నవీన్, ప్రజాపంథా నాయకులు వినోద్, సిద్ధార్థ్, శ్రీనివాస్ ఉన్నారు.

ఐకేపీ కార్యాలయంలో తనిఖీ

తానూరు: మండల కేంద్రంలోని గ్రామ సమాఖ్య కార్యాలయంలో బుధవారం తనిఖీలు నిర్వహించారు. 2022–23 ఆర్థిక లావాదేవీలపై ఆడిటర్ ప్రణయ్‌రెడ్డి బృందంతో పలు రికార్డులను పరిశీలించారు. లావాదేవీల వివరాలను మండల సమాఖ్యలకు అందించిన రుణాల వివరాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏపీఎం నారాయణ్‌రెడ్డి ఉన్నారు.

మొక్కలను రక్షించాలి

లక్ష్మణచాంద: నర్సరీలలోని మొక్కలు ఎండిపోకుండా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో శేఖర్ అన్నారు. బుధవారం మండలంలోని పొట్టపెల్లి కే గ్రామంలోని నర్సరీని ఆయన పరిశీలించి మాట్లాడారు. ఎండల తీవ్రత ఎక్కువ ఉన్నందున నర్సరీలలోని మొక్కలు ఎండిపోకుండా నిత్యం నీటిని అందజేయాలని సూచించారు. ఇందులో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఉన్నారు.

సామాజిక, ఆర్థిక సర్వే

దస్తురాబాద్: సామాజిక, ఆర్థిక గణన 2022–23 సర్వేను బుధవారం మండల కేంద్రంలో నిర్వహించాడు. ఈ సందర్భంగా సర్వే నిర్వహకుడు రాకేష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సామాజిక, ఆర్థిక అంశాలకు సంబంధించిన సమాచార సేకరణకు మండల కేంద్రం ఎంపిక చేశారని తెలిపారు. అందులో భాగంగా విద్య, ఆరోగ్యం, టూరిజం, దివ్యాంగత, గృహ వినియోగవ్యయం, ఉద్యోగిత – నిరుద్యోగత, వ్యాపార, ఆదాయ వ్యయ స్థితిగతులపై సర్వే చేశామన్నారు.

తానూరు బంద్

తానూరు: మహారాష్ట్రలోని కిన్‌వట్ తాలూక ఇస్లాపూర్‌లో గోరక్షకులపై జరిగిన దాడికి నిరసనగా బుధవారం మండల కేంద్రంలో హిందూ వాహిని ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. కిరాణాషాపులను మూసివేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గోరక్షకులపై చేసిన దాడికి కారకులైన వారిని పట్టుకుని శిక్షించాలన్నారు.

కుభీర్ బంద్

కుభీర్: హిందూవాహిని ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బంద్ నిర్వహించారు. నిరసనలో నాయకులు గంగాధర్, లింబాద్రి, దత్తాత్రి, రమాకాంత్ ఉన్నారు.

ఇబ్బందులు తొలగిస్తాం

నిర్మల్‌టౌన్: వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా మురుగు నీటి కాల్వల పూడికతీత చర్యలు చేపట్టినట్లు మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. బుధవారం పట్టణంలోని శివాజీ చౌక్, శాస్త్రినగర్ బోయవాడ, కమల్ నగర్, ఈద్గాం ప్రాంతాల్లో పర్యటించారు. మురుగునీటి కాల్వలను పరిశీలించి నాళాల్లోని చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. చైర్మన్ వెంట కమిషనర్ సీవీఎన్ రాజు, టీపీవో సుమలత, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దేవిదాస్ ఉన్నారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన

దస్తురాబాద్: రానున్న ఎన్నికలకు ఓటర్ జాబితాను సిద్ధం చేయాలని తహసీల్దార్ లక్ష్మి అన్నారు. బుధవారం మండలంలోని 20 పోలింగ్ బూత్‌లను పరిశీలించి మాట్లాడారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ప్రతి పోలింగ్ బూత్‌ల్లో సౌకర్యాల పరిశీలన, ఓటర్ జాబితాలో తప్పుల సవరణ, నూతన ఓటర్ల నమోదు చేపట్టామన్నారు. తహసీల్దార్ ఆర్ఐలు గంగన్న, వెంకటనర్సయ్య, కోట వేణు, బీఎల్వోలు పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న తహసీల్దార్ చిన్నయ్య

కడెం: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పోలింగ్ బూత్ ఏర్పాటుకై బుధవారం తహసీల్దార్ చిన్నయ్య పాఠశాలను పరిశీలించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలోని 167 పోలింగ్ బూత్‌ను, ప్రాథమిక పాఠశాలలోకి మార్చనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ రాజన్న, హెచ్ఎం అరుణ, ఉపాధ్యాయుడు రాజేష్‌నాయక్ తదితరులు ఉన్నారు.

యోగమే.. మహాభాగ్యం


దస్తురాబాద్: బుట్టాపూర్ పాఠశాలలో


లోకేశ్వరం: యోగాసనంలో అధ్యాపకుడు శ్రీనివాస్


నిర్మల్‌ఖిల్లా: యోగాసనాలు వేస్తున్న జిల్లా వైద్యాధికారి, తదితరులు

నేటి ఉరుకులు, పరుగుల జీవితంలో మనిషి తీవ్ర ఒత్తిడికి గురవుతున్నాడు. మానసిక ఆందోళన, శారీరక సమస్యలతో సతమతమవుతున్నాడు. అలాంటి రుగ్మతల నుంచి ఉపసమనం పొందేందుకు యోగా అత్యవసరమని, యోగాతో మానసిక ప్రశాంతత దొరుకుతుందని, ఒత్తిడి తగ్గి రోగాలకు దూరమవుతారని అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పలువురు వక్తలు పేర్కొన్నారు. నిర్మల్ జిల్లాలో యోగా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు.

మానసిక ప్రశాంతత కోసం..

నిర్మల్‌ఖిల్లా: యోగాపై దృష్టి సారిస్తే శారీరకంగా మానసికంగా ఆరోగ్యవంతమై పరిపూర్ణత చేకూరుతుందని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ధనరాజ్ అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో వశిష్ట యోగ సంఘటన్, ఆయుష్‌శాఖ ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి ఆర్ఎంవో డాక్టర్ వేణుగోపాలకృష్ణ, డాక్టర్ రాజు, యోగా నిర్వాహకురాలు బాలాజీ యాదవ్, అన్నపూర్ణ, అఖిలేష్ కుమార్‌సింగ్, డా.ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు. న్యాయస్థానంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి కర్ణ కుమార్, సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్, ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి అజీజ్ ఉర్ రహమాన్ పాల్గొన్నారు.

లోకేశ్వరం: మండల కేంద్రంలోని వేదం పాఠశాలలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఇందులో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు శ్రీనివాస్, ముథోల్ నియోజకవర్గ యోగా సహ


కుంటాల: కల్లూర్‌లోని కేజీబీవీ విద్యార్థులు

కన్వీనర్ సుమన్ కుమార్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నారాయణ్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు గంగాధర్, ప్రధాన కార్యదర్శి సాయినాథ్ పటేల్, పెద్దొల్ల సాయిలు, పాఠశాల కరస్పాండెంట్ రమేష్, ప్రిన్సిపాల్ రవీందర్ ఉన్నారు.

దస్తురాబాద్: మండలంలోని బుట్టాపూర్, దస్తురాబాద్, ఆకొండపేట, గోడిసీర్యాల గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు.

సారంగాపూర్: మండలంలోని చించోలి(బి) గ్రామ సమీపంలో గండిరామన్న హరితవనంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో బాసర సర్కిల్ సీసీఎఫ్ శరవణన్, ఎఫ్ఆర్వో జైపాల్‌రెడ్డి, డీఆర్వో శ్రీదేవి పాల్గొన్నారు.

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని న్యాయస్థానంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు యోగాసనాలు వేశారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి కర్ణ కుమార్, సీనియర్ సివిల్ జడ్జి అజేష్ కుమార్, ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి అజీజ్ ఉర్ రహమాన్ పాల్గొన్నారు.

ఖానాపూర్: పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో గల పార్కులో నిర్వహించిన యోగాలో పెంబి జెడ్పీటీసీ జానుబాయి, బీజేపీ నాయకులు పడాల రాజశేఖర్, అంకం మహేందర్, తిరుమల గిరి, గోపాల్‌రెడ్డి, పుప్పాల ఉపేందర్, సుధాకర్, చందుపట్ల శ్రావణ్, బెజ్జారపు రాజేశ్వర్ పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: మండల కేంద్రంలోని డీఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్‌లు ముత్యం రెడ్డి, సర్పంచ్ రవి, బీజేపీ మండల అధ్యక్షుడు గోవర్ధన్, ఉపాధ్యక్షుడు రంజిత్, ప్రధాన కార్యదర్శి రాజు పాల్గొన్నారు.

భైంసారూరల్: మండలంలోని ఇలేగాంలో యోగా దినోత్సవం నిర్వహించారు. సర్పంచు ముత్యం, బీజేపీ ముథోల్ నియోజకవర్గ నాయకులు రామారావుపటేల్, నాయకులు కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ముథోల్: మండల కేంద్రంలోని అమృతసర్ కుంట చెరువులో నిర్వహించి యోగా కార్యక్రమంలో సర్పంచ్ రాజేంద్రప్రసాద్, ఎంపీటీసీ దేవోజీ భూమేష్, ఏపీవో శిరీషారెడ్డి, ఎఫ్ఏ సోనీ, మెట్‌లు యోగేష్, హంగిర్గా, బాబన్న, సాయి పాల్గొన్నారు. ముథోల్‌లోని సరస్వతీ శిశుమందిర్‌లో విద్యార్థులు యోగాసనాలు వేశారు.

భైంసాటౌన్: పట్టణంలోని నర్సింహా కల్యాణ మండపంలో డాక్టర్ అసోసియేషన్, యోగా సమితి ఆధ్వర్యంలో యోగా దినోత్సవం నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రమాదేవి, భైంసా కోర్టు ఆవరణలో జడ్జి దేవేంద్రబాబు పాల్గొన్నారు.

మామడ: మండల కేంద్రంలోని కేజీబీవీలో ఎస్ఓ జ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుంటాల: మండలంలోని కల్లూర్ కస్తూరిబా పాఠశాలలో విద్యార్థులు యోగాసనాలను ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ సువర్ణ, సవితారాణి, బీజేపీ మండల కన్వీనర్ గుడ్డేటి నర్సయ్య పాల్గొన్నారు.


సారంగాపూర్: గండిరామన్న హరితవనంలో..


నిర్మల్‌టౌన్: కోర్టు ఆవరణలో


ఖానాపూర్ పార్కులో


లక్ష్మణచాందలో..


మామడ మండలంలో..


భైంసాటౌన్: కోర్టు ఆవరణలో..


ముథోల్‌లో..


భైంసారూరల్: యోగాసనాలువేస్తున్న గ్రామస్తులు

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక


కండువా వేసి ఆహ్వానిస్తున్న వినోద్‌నాయక్

ఖానాపూర్: మండలంలోని చందునాయక్ తండాకు చెందిన పలువురు యువకులు, నాయకులు బుధవారం ఏఐసీసీ రీసెర్చ్ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కోఆర్డినేటర్ వినోద్‌నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పలు పార్టీలకు చెందిన 50మందికి పైగా యువకులు పార్టీలో చేరగా వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు విసిగెత్తిన ప్రజలు కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారన్నారు. ఖానాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు దయానంద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడార్ల గంగనర్సయ్య, నాయకులు నారాయణరెడ్డి, లింగన్న, చందు, బికిసింగ్, సుధీర్‌సింగ్, సుభాష్ తదితరులు ఉన్నారు.

ప్రశ్నించినందుకు కేసులు


కోర్టుకు హాజరైన బన్సీలాల్ రాథోడ్

ఖానాపూర్: ఖానాపూర్ నియోజకవర్గ నాయకుడి ఇంట్లో ఉంటూ చదువుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని వివాదాస్పద మృతిపై సోషల్ మీడియా వేదికగా విద్యార్థికి న్యాయం చేయాలని ప్రశ్నించినందుకు స్థానిక ఎమ్మెల్యే తనపై కేసులు నమోదు చేయించారని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జీ బన్సీలాల్ రాథోడ్ అన్నారు. ప్రముఖ న్యాయవాదులు జగన్మోహన్, ఆసిఫ్ అలీ, రాజలింగంల సాయంతో బుధవారం కేసు విషయమై ఖానాపూర్‌లోని కోర్టుకు హాజరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పోలీసులు సైతం నిజాలు తెలుసుకోకుండా కేసులు పెట్టారని ఆరోపించారు. బీఎస్పీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు ఎస్కే లక్ష్మి ఉన్నారు.

జయశంకర్‌కు ఘన నివాళి

సోన్: కొత్తపల్లి జయశంకర్ 12వ వర్ధంతిని మండలంలోని న్యూవెల్మల్ గ్రామంలో వీడీసీ ఆధ్వర్యంలో, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఉప సర్పంచ్ గడ్డం స్వామి, ఎంపీటీసీ అంకుల నాగయ్య, ఎస్ఎంసీ చైర్మన్ అంకం జ్ఞానేశ్వర్, వీడీసీ చైర్మన్ రెమ్మాయి సాగర్, కోశాధికారి కొండ రవి, బండారి నర్సయ్య, కిరణ్‌రావ్ ఉన్నారు.

భైంసాటౌన్: పట్టణంలోని జయశంకర్ కాలనీలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు.

ఖానాపూర్: తెలంగాణ ఉద్యమసారథి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఎనలేని కృషిచేశారని ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్ అన్నారు. జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. నాయకులు పుప్పాల శంకర్, పార్శపు శ్రీనివాస్, గౌర్రె గంగాధర్, పుప్పాల గజేందర్, ఆకుల వెంకాగౌడ్, వెంకటప్పయ్య ఉన్నారు.

దస్తురాబాద్: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో, మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయాల్లో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ లక్ష్మిజయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. డెప్యూటీ తహసీల్దార్ తెలంగాణరావ్, ఆర్ఐలు గంగన్న, వెంకట నర్సయ్య ఉన్నారు.


దస్తురాబాద్ : నివాళులర్పిస్తున్న అధికారులు


ఖానాపూర్: పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందజేత


క్రాంతిని సన్మానిస్తున్న మంత్రి, కలెక్టర్


రాఘవేంద్రకు అవార్డు ఇస్తున్న మంత్రి, కలెక్టర్

ఖానాపూర్: కడెం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు గంట క్రాంతికుమార్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. మంగళవారం రాత్రి జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, కలెక్టర్ వరుణ్‌రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డును స్వీకరించారు. అనంతరం ఉపాధ్యాయుడిని శాలువతో సన్మానించారు. పాఠశాలలో ఉత్తమ బోధనతో పాటు ఇటీవల ఖానాపూర్‌లో జరిగిన వేసవి శిక్షణ శిబిరాన్ని విజయవంతం చేసినందుకు ప్రభుత్వం ఈ అవార్డును అందించినట్లు క్రాంతి తెలిపారు.

రాఘవేంద్రకు అవార్డు...

కుభీర్: మండలంలోని బెల్గాం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాఘవేంద్రకు దశాబ్ది ఉత్సవాల్లో ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు దక్కింది. ఈ అవార్డును దేవాదాయ శాఖామంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, కలెక్టర్ వరుణ్‌రెడ్డి చేతుల మీదుగా అందించారు. ఆయనను బుధవారం బెల్గాం గ్రామస్తులు, తోటి ఉపాధ్యాయులు అభినందించారు.

‘ప్రజాక్షేత్రంలో ఎమ్మెల్యేకు పరాభవం తప్పదు’

ఖానాపూర్: అధికారం ఉందికదా అని ప్రజా సమస్యలపై పోరాటం చేసే వారిపై అక్రమంగా కేసులు నమోదు చేయిస్తున్న ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్‌కు ప్రజాక్షేత్రంలో పరాభవం తప్పదని పెంబి జెడ్పీటీసీ జానుబాయి, కాంగ్రెస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు కిషోర్‌నాయక్, సదర్మాట్ సాధన సమితి రైతు విభాగం అధ్యక్షుడు రాజేందర్, గిరిజన శక్తి రాష్ట్ర కార్యదర్శి సిద్దార్థ నాయక్ అన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆరు నెలల క్రితం పెంబి మండలంలోని పసుపుల వంతెన పనుల్లో నాణ్యత లోపించి అధిక వర్షాలతో కూలిపోయిన విషయమై


కోర్టుకు హాజరైన నాయకులు

ఎమ్మెల్యేను ప్రశ్నించారనే అక్కసుతో వివిధ పార్టీలకు చెందిన స్థానిక గిరిజన నేతలపై ఎమ్మెల్యే కేసులు నమోదు చేయించిందన్నారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు స్వప్నిల్ రెడ్డి, పెంబి ఎంపీపీ భర్త గోవింద్‌నాయక్, నాయకులు గోపాల్‌రెడ్డి ఉన్నారు.

కేసీఆర్ హయాంలోనే అభివృద్ధి

ఖానాపూర్: సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రంలోని దేవాలయాలతో పాటు చర్చీలు, మసీదుల అభివృద్ధికి కృషి చేశారని ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన ఆధ్యాత్మిక దినోత్సవంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో గతంలో కంటే బీఆర్ఎస్ పాలనలో ఆలయాలు అభివృద్ధి చెందాయన్నారు. ఈ సందర్భంగా వేదపండితులు చక్రపాణి వాసుదేవాచార్యులను శాలువతో ఘనంగా సన్మానించారు. అర్చకులు నర్సింహమూర్తి, రామకృష్ణ శర్మ, నాయకులు వెంకాగౌడ్, వెంకటప్పయ్య ఉన్నారు.


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

ప్రైవేట్‌లో ఫీజులు నియంత్రించాలి

ఖానాపూర్: ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో డొనేషన్ల పేరుతో వసూలు చేస్తున్న అధిక ఫీజులను అరికట్టాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మాలావత్ జేవింద్ అన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పాఠశాలల్లో యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌లు, స్టేషనరీ తదితర వాటి పేరుతో విద్యాసంస్థల్లో అధిక ధరలతో బహిరంగ దోపిడీ చేస్తున్నారని అన్నారు. విద్యాసంస్థలు వ్యాపార, వాణిజ్య రంగాలుగా మారినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకుండా మామూలుగా వ్యవహరిస్తున్నారన్నారు. వెంటనే పాఠశాలల్లో యాజమాన్యాలు చేస్తున్న దోపిడీని అరికట్టాలని, లేకపోతే పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

గోసంరక్షణ చట్టాన్ని అమలు చేయాలి

ఖానాపూర్: గోసంరక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని విశ్వహిందూపరిషత్ గోరక్ష విభాగం నాయకులు అన్నారు. బుధవారం విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దల్ ఖానాపూర్ ప్రఖండ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌తో పాటు తహసీల్దార్ కార్యాలయాల్లో వేర్వేరుగా వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో మంది చట్టాన్ని ఉల్లంఘించి గోసంతతిని అక్రమంగా రవాణా యథేచ్ఛగా కొనసాగిస్తున్నారని తెలిపారు. జిల్లా గోరక్షక్ ప్రముఖ్ జెట్టి వెంకటేశ్, భజరంగ్‌దల్ జిల్లా సంయోజక్ కాసవేణి ప్రణయ్, నాయకులు శివగౌడ్, శ్రీను, అజయ్‌గౌడ్ ఉన్నారు.

గోవులను సంరక్షించాలి

లోకేశ్వరం: బక్రీద్ పండుగ సందర్భంగా మండలం నుంచి ఇతర ప్రాంతాలకు గోవులను, ఎద్దుల అక్రమ రవాణ నివారణకు పంచగుడి వంతెన వద్ద చెక్ పోస్టు ఏర్పాటు చేసి గోవులను సంరక్షించాలని మండల గోసేవా సంరక్షణ సమితి సభ్యులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ సరితకు వినతి పత్రం అందజేశారు. ఏటా పంచగుడి వంతెన నుంచి అక్రమంగా గోవులను తరలిస్తున్నారన్నారు. సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో వాటిని అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గోసంరక్షణ సమితి సభ్యులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం

నర్సాపూర్(జి) : సమస్యల పోరాటానికి రాజీ లేని పోరాటం కొనసాగిస్తామని పీఆర్‌టీయూ మండల బాధ్యుడు సదానందం పేర్కొన్నారు. బుధవారం స్థానిక జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో మాట్లాడారు. సీపీఎస్ రద్దు చేస్తూ ఓపీఎస్ అమలు చేయాలని, కొత్తపీఆర్‌సీ కమిటీ వేసి ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. అర్హత కలిగిన స్కూల్ అసిస్టెంట్‌ను ఉపాధ్యాయుల ద్వారా జూనియర్ లెక్చరర్లుగా ప్రమోషన్ ద్వారా నియమించాలని తెలిపారు. సకాలంలో వేతనాలు చెల్లించాలని కోరారు. పెండింగ్‌లోని మెడికల రీయింబర్స్‌మెంట్ బిల్లులు తక్షణమే జమ చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, లస్మన్న, శ్రీనివాస్, రవి, ప్రేమ్, సాగర్, కిషన్‌రావు, పూర్ణచందర్, రాజేందర్, భూమేష్, నర్సయ్య పాల్గొన్నారు.


వినతి పత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

రీడింగ్ రూం ప్రారంభించిన ఎమ్మెల్యే

ముథోల్: మండల కేంద్రంలో ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి రీడింగ్‌రూంను బుధవారం ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం యువ త కోసం రీడింగ్‌రూంలను ఏర్పాటు చేస్తుందని, పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న వారు సద్విని యోగం చేసుకోవాలన్నారు. అన్ని పుస్తకాలను అందుబాటులో ఉంచుతామన్నారు. గన్నోరాలో రూ.20లక్షలతో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ చేశారు. ఎంపీడీవో సురేష్‌బాబు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అఫ్రోజ్‌ఖాన్, మండల కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఖాలీద్, రైతుబంధు అధ్యక్షుడు రాంరెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, ఉన్నారు.

పంచాయతీల ఏర్పాటుకు కృషి

కుంటాల: పంచాయతీల ఏర్పాటుకు కేసీఆర్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. మండలంలోని వెంకూర్ గ్రామపంచాయతీని కొత్తగా ఏర్పాటు చేయగా జీపీ భవన నిర్మాణానికి బుధవారం భూమి పూజ చేసి మాట్లాడారు. ప్రభుత్వం రూ.20లక్షలు మంజూరు చేసిందని, పీకాజీ పటేల్, భోజారాంపటేల్, సంతోష్, భోజాబాయిలు జీపీ భవన నిర్మాణానికి అవసరమయ్యే స్థలాన్ని ఇవ్వడం అభినందనీయం అన్నారు. వారిని సన్మానించారు. జెడ్పీటీసీ కొత్తపల్లి గంగామణి బుచ్చన్న, సర్పంచ్‌లు మగ్గిడి శృతి, దాసరి కిషన్, ఎంపీటీసీ మధుకర్, రైతుబంధు సమితి జిల్లా ఉపాధ్యక్షుడు మగ్గిడి దిగంబర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షు పడకంటి దత్తాద్రి ఉన్నారు.


ముథోల్‌లో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే

దివ్యాంగులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలి

నిర్మల్‌టౌన్: అర్హులైన దివ్యాంగులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని స్పందన దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో బుధవారం పీఏ నాలం శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. ఇందులో జిల్లా అధ్యక్షుడు ఇసాక్ అలీ, మీనాక్షి, శివ, ముత్యం, రియాజ్, శ్రీనివాస్, వాసీమ్, సుధాకర్, భగవాన్, షహీన్, సలీమ్ పాల్గొన్నారు.


మంత్రి పీఏకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

సీఐకి సన్మానం

నిర్మల్‌టౌన్: నిర్మల్ పట్టణ నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన పురుషోత్తంను బుధవారం నిర్మల్ జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు పాకాల రాంచందర్ శాలువా కప్పి సత్కరించారు. సీఐ జిల్లాతో ఇది వరకు ఉన్న అనుబంధం, వారు చేసిన సేవలను పాకాల కొనియాడారు.